చెన్నకేశవుడి సన్నిధిలో మక్తల్ ఎమ్మెల్యే

ఎండ్లబండ్ల పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

మక్తల్ అర్బన్, మార్చి 21 : మండలంలోని ముస్తాపల్లిలో కృష్ణానది ఒడ్డున కొలువైన నారగడ్డ చెన్నకేశవస్వామి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి స్వామికి పూజలు చేసి రథోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం ఎండ్లబండ్ల లాగుడు పోటీలను ప్రారంభించి మాట్లాడారు. అధికారులు జాతరకు అన్ని ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ హన్మంతు, సురేశ్, తాయప్ప, విష్ణువర్ధన్‌రెడ్డి, గోవిందు, నర్సింహులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యేల పరామర్శ

ఊట్కూర్ : ఆనంద్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

ఊట్కూర్, మార్చి 21 : బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు చింతన్‌పల్లి ఆనంద్‌రెడ్డి తండ్రి శ్రావణ్‌రెడ్డి గురువారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అదేవిధంగా ఎమ్మెల్యే శ్రీ హరి ఆనంద్‌రెడ్డిని పరామర్శించా రు. ఆయన వెంట పీఏసీసీఎస్ చైర్మన్ బాల్‌రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, సూర్యప్రకాశ్‌రెడ్డి ఉన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, మార్చి 21 : మండలంలోని అన్నాసాగర్‌లో చిన్న వెంకటయ్య బుధవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి మృతిని ఇంటికి వెళ్లి పరామర్శించారు. మృతుడి కుటుంబ సమస్యలను తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు మండల కో ఆప్షన్ ఖాజ, షాకీర్ ఉన్నారు.

పీఆర్ఎల్ఐకి జాతీయ హోదా ఎందుకివ్వలే?

జడ్చర్ల, మార్చి 21 : గతంతో పాలమూరు వచ్చిన పీఎం మోదీ, సుష్మాస్వరాజ్ పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పిస్తామని చెప్పి ఇంతవరకు ఎందుకివ్వలేదని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వంశీచంద్‌రెడ్డి ప్రశ్నించారు. గురువారం జడ్చర్లలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. జాతీయస్థాయిలో పదవులు పొందామని గొప్పలు చెప్పుకొనే జిల్లా నాయకులు, క్యాబినెట్‌లో మంత్రులు పీఆర్ఎల్ఐపై ప్రధానిని ఎందుకు అడగలేకపోయారన్నారు. వారి పదవుల కోసం తప్పా పాలమూరు కోసం ఏనాడూ ప్రధానిని అడగలేకపోయారని దుయ్యబట్టారు. సమావేశంలో అల్వాల్‌రెడ్డి, బూర్ల వెంకటయ్య తదితరులు ఉన్నారు.

తాగునీటి పైపులైన్ వదిలి ప్రహరీని నిర్మించాలి

మూసాపేట, మార్చి 21 : మండలంలోని జానంపేటలో నిర్మిస్తున్న హెచ్‌బీఎల్ పరిశ్రమ ప్రహరీ గోడను తాగునీటి పైపులైన్‌ను వదిలి నిర్మించుకోవాలని గురువారం చక్రాపూర్, స్ఫూర్తి తండా, కనకాపూర్ తండాల గ్రామస్తులు పరిశ్రమ ఎదుట ఆందోళన చేపట్టారు. మిషన్ భగీరథ పైపులైన్, గేట్ వాల్‌ను కూడా ప్రహరీలో లోపలికి ఉంచి నిర్మాణం చేస్తున్నారు. పైపులైన్ వదిలి నిర్మించుకోవాలని కోరినా పట్టించుకోకుండా ప్రహరీ నిర్మాణం చేస్తున్నారని, అందుకే పరిశ్రమ గెటు వద్ద గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. వెంటనే పనులు ఆపాలని కోరుతూ పనులను అడ్డుకున్నారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, బాలన్న, రమేశ్, నాగయ్య, నాయకులు, యువకులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Makthalకి చెందిన Md. Abdul Samad S/o Abdul Rahman, aged 56 years, Occ: Business, R/o H.No.16-50, Lingojikota, Makthal town, Narayanpet Dist. **- Applicant/ borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రసుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు : Residential house plot No.76 an extent 133.33 Sq.yards, in Sy.No.10/A, 10/AA, 10/E, block no.23, situated within the limits of New Sundernagar colony, Kammath Pulimamidi village, Makthal Municipality, Narayanpet Dist., **హద్దులు : East :** 25 Ft. Road, **West:** Plot No.54, **North:** Plot no. 77, **South:** Plot no. 75.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Makthalకి చెందిన Md. Yusuf S/o Md. Aizaz, aged 30 years, Occ: Business, R/o H.No.1-134, Rahmania colony, Makthal, Narayanpet Dist.,- **Applicant/ borrower,** Md. Aizaz S/o late Md. Yousuf, aged 68 years, Occ: Rtd, Employee, R/o H.No.1-134, Rahmania colony, Makthal, Narayanpet Dist.,- Co-applicant/property holder నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రసుకు (5) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
ఆస్తి వివరాలు : Residential house plot an extent 209.77 Sq.yards, in Sy.No. 32/A/E, situated within the limits of Rahmania colony, Makthal Narayanpet Dist., **హద్దులు : East :** 3 ft sheri, **West:** Colony road, **North:** H.No. 1-133 of Vendor, **South:** Open plot.
K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Fatchpur village కి చెందిన Edigi Madhu Goud S/o Late Edigi Narayana Goud, age 35 years, Occ: Agri., R/o H.No.1-25, Fatchpur village Mahabubnagar, rural & mandal, Mahabubnagar Dist., **Applicant / Borrower,** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ - II గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నాయి. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియజేయ గలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -II వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY
Residential house bearing No.1-50 constructed in residential plot admeasuring 193.12 Sq. Yrds., plinth area 700.91 SFT., situated at Fatchpur village, Mahabubnagar rural mandal, Mahabubnagar Dist., which is bounded as under; **East:** Toddy Compound, **West:** House of Raju Goud & Open plot, **North:** House of Bhaskar Goud, **South:** Road.
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Ganesh Nagar కి చెందిన M. Yadagiri S/o M. Brahmaiah, age 52 years, Occ: Business, R/o H.No.6-1-86/B/3, Ganesh Nagar, Mahabubnagar, town & Dist., **Applicant / Borrower,** M. Prashanth S/o M. Yadagiri, age 30 years, Occ: Business, R/o H.No. 6-1-86/B/3, Ganesh Nagar, Mahabubnagar town & Dist., Co-Borrowers/Prop. Holders నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ - II గారికి ఇట్టి ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్నయెడల ఈ క్రింది అడ్రసుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్ -II వారు షెడ్యూల్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
SCHEDULE OF THE PROPERTY
Residential plot bearing No.53(part) admeasuring 124 Sq.Yrds., out of Sy.No.769, Ward No.6, Block No.1, situated at Ganesh Nagar, Mahabubnagar town & Dist., which is bounded as under; **East:** Plot No.49, **West:** 40 Ft wode road, **North:** Plot No. 54, **South:** remaining part of plot No. 53
MALLIKARJUN B.A, LL.B.,
Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

విద్యార్థులకు ఇబ్బందులు కల్గొద్దు

- టెన్త్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ శ్రీహర్ష

మరికల్, మార్చి 21 : పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అధికారులను కలెక్టర్ శ్రీహర్ష ఆదేశించారు. మండలకేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తాగునీటి వసతి, మూత్రశాలలు, కనీస సౌకర్యాలపై ఆరా తీశారు. పాఠశాల ప్రాంగణంలో పుస్తకాలు కనిపించడంతో వాటిని తీసివేయాలని ఆదేశించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ మాయాంక్‌మిట్టల్, హెచ్ఎం దత్తాత్రేయ, సీఎస్ తదితరులున్నారు.

ప్రశాంతంగా 'పది' పరీక్షలు

దేవరకద్ర, మార్చి 21 : మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నాయి. గురువారం ఆంగ్లం పరీక్షకు మండల కేంద్రంలోని మూడు పరీక్ష కేంద్రంలో మొత్తం 711 మంది విద్యార్థులకుగానూ ఇద్దరు విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈవో జయశ్రీ తెలిపారు.

కౌకుంట్లలో..

దేవరకద్ర రూరల్,(కౌకుంట్ల) మార్చి 21 : పదో తరగతి వార్షిక పరీక్షలు గురువారం ప్రశాంతంగా కొనసాగింది. కౌకుంట్ల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొత్తం 112 మంది విద్యార్థులకు గానూ మొత్తం హాజరయ్యారు. చిన్నచింతకుంట మండలం, చింతకుంటలోని జెడ్పీహెచ్ఎస్ పరీక్షా కేంద్రంలో 281 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. అలాగే వడ్డెమాన్ పరీక్షా కేంద్రంలో 200 మంది విద్యార్థులకు గానూ ఐదుగురు గైర్హాజరు కాగా 195 మంది పరీక్షలు రాసినట్లు ఆయా పరీక్షా కేంద్రాల అధికారులు తెలిపారు.

నర్వ మండలంలో..

నర్వ, మార్చి 21 : మండలంలోని మూడు కేంద్రాల్లో 506 మందికి గానూ 504మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు సీఎస్‌లు బషీర్, మహేశ్‌కుమార్, రాజేశ్ తెలిపారు.

పేట జిల్లాలో 23మంది గైర్హాజరు..

నారాయణపేట రూరల్, మార్చి 21 : జిల్లా వ్యాప్తంగా గురువారం నిర్వహించిన పరీక్షలకు 7,678 మందికి గానూ 23మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డీఈవో అబ్దుల్ గని తెలిపారు.

మరికల్ పాఠశాల ఆవరణను పరిశీలిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్

పండుగలు ఐక్యతకు ప్రతీక

- ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఇఫ్తార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 21 : పండుగలు ఐక్యతకు ప్రతీకలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని సద్దలగుండు మసీదులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. కులమతాలకు అతీతంగా మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేసుకుందామన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైర్మన్ ఆనంద్‌గౌడ్, డీసీసీ కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ అటవీ దినోత్సవం

అటవీ దినోత్సవంలో పాల్గొన్న అటవీశాఖ అధికారులు, ప్రిన్సిపాల్

జడ్చర్ల, మార్చి 21 : జడ్చర్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని బొటానికల్ గార్డెన్‌కు అనుబంధంగా ఉన్న జీవవైవిధ్య పరిశోధన విద్యాకేంద్రంలో గురువారం అంతర్జాతీయ అటవీ దినోత్సవాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అటవీ అకాడమీ అసిస్టెంట్ కోర్స్ కోఆర్డినేటర్ వంశీకృష్ణతోపాటు అకాడమీలో శిక్షణ పొందుతున్న 35మంది అటవీ క్షేత్రాధికారులు బొటానికల్ గార్డెన్‌ను సందర్శించి వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అంతరించిపోతున్న సీతాఅశోక మొక్కను నాటి నీళ్లు పోశారు. అనంతరం ల్యాబ్‌లో ఉన్న పాములు, హెర్బేరియం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అటవీ క్షేత్రాధికారులు అడవులను కాపాడే సైనికులని, దేశ రక్షణలో సైనికులు ఎలానో.. అడవి రక్షణలో వీరు కూడా అలాగేనని ప్రిన్సిపాల్ అప్పియచిన్నమ్మ అన్నారు. కార్యక్రమంలో గార్డెన్ సమన్వయకర్త సదాశివయ్య, రమాదేవి, రాహుల్, వీరాంజనేయులు, మేఘన ఉన్నారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

- ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర, మార్చి 21 : లోక్‌సభ ఎన్నికలో పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. గురువారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దేవరకద్ర, చిన్నచింతకుంట మండలాల్లోని నాయకులతో సమావేశాని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి రాజకీయ స్వలభం కోసం విలువలను తాకట్టు పెట్టి పార్టీలను మార్చుకుంటు విలువలను వివేకని నమ్మక ద్రోహం డికే అరుణ చేస్తుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ వంశీచంద్ రెడ్డి గెలుపు కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అరవింద్‌కుమార్‌రెడ్డి, అంజిల్‌రెడ్డి, హన్మంతురెడ్డి ఉన్నారు.

తాగునీటికి ఇబ్బందులుండొద్దు

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేట టౌన్, మార్చి 21 : మున్సిపాలిటీలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. గురువారం పట్టణంలోని కలెక్టరేట్‌లో మున్సిపల్ అధికారులతో సమావేశమై మాట్లాడారు. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు. పీఎం విశ్వకర్మ పథకానికి అందిన దరఖాస్తుల వివరాలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫాం తదితర అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సునిత పాల్గొన్నారు.

ఆస్తిపన్నుపై 90 శాతం వడ్డీ మాఫీ

మహబూబ్‌నగర్ టౌన్, మార్చి 21 : వన్ టైమ్ సెటిల్‌మెంట్ స్కీం(ఓటీఎఫ్) కింద 2022-23 మార్చి చివరి నాటికి ఉన్న ఆస్తి పన్ను అసలును ఈనెల 31లోగా చెల్లిస్తే 90శాతం వడ్డీ మాఫీ చేస్తామని మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి గురువారం తెలిపారు. 2023 ఏడాది బకాయిలను వడ్డీతో సహా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చెల్లిస్తే ఆ 90శాతం వడ్డీ రాయితీ మొత్తాన్ని మరుసటి ఏడాది చెల్లించే ఆస్తిపన్నులో సర్దుబాటు అవుతుందన్నారు. ఇప్పటి వరకు రూ.13కోట్లకు పైగా పన్ను వసూలు చేయగా ఇంకా రూ.4కోట్ల బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆస్తిపన్ను వడ్డీ రాయితీపై మెసేజ్‌లు, అవగాహన, చైతన్య సదస్సుల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నామని తెలిపారు. ఆస్తిపన్ను చెల్లించి పురపాలిక అభివృద్ధికి సహకరించాలని కోరారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

నవాబ్‌పేట, మార్చి 21 : పార్లమెంట్ ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్సై అభిషేక్‌రెడ్డి హెచ్చరించారు. మండలంలోని చాకలిపల్లిలో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ-శాంతి భద్రలపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల వేళ నిబంధనలు అతిక్రస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. చాకలిపల్లిని గతంలోనే సమస్యాత్మక గ్రామంగా గుర్తించామన్నారు. అలాంటి పేరు తొలగిపోవాలంటే అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, చెన్నయ్య, భీమయ్య, రఘు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో మరింత ఏకాగ్రత

పాలమూరు, మార్చి 21 : హన్వాడ మండలంలోని కొత్తపేటలో పీయూ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం సమగ్ర కుటుంబ వివరాల సర్వే నిర్వహించారు. అదేవిధంగా గ్రామంలో తాగునీటి సమస్య, వ్యక్తిగత మరుగుదొడ్లు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిసోర్స్‌పర్సన్ రామ్మోహన్ మాట్లాడుతూ విద్యార్థులు ధ్యానం చేయడం ద్వారా ఏకాగ్రత, రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చన్నారు. అనంతరం విద్యార్థులు రామ్మోహన్‌కు మెమెంటో అందించి సన్మానించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా.రవికుమార్, స్పెషల్ ఆఫీసర్ వెంకట్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గంగ, వలంటీర్లు ఉన్నారు.

సహకార సంఘాలపై అవగాహన ఉండాలి

భూత్పూర్, మార్చి 21 : సహకార సంఘాలపై సంఘంలో సభ్యులుగా ఉన్న ప్రతిఒక్కరికీ సంఘం యొక్క పనితీరుపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా సహకార సంఘాల ఇన్‌చార్జి పరిమళాదేవి కోరారు. గురువారం ఆమె స్థానిక సహకార సంఘంలో రికార్డులను పరిశీలించారు. రైతులకు ఇచ్చిన రుణాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సీఈవో రత్నయ్య, అధికారులు సంగీత, వసంత, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

పోలీసులు సమన్వయంతో పనిచేయాలి

- ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలి
- రాయిచూర్ ఎస్పీ నిఖిల్

సమావేశంలో పాల్గొన్న రాయిచూర్ ఎస్పీ నిఖిల్, పోలీసులు

నారాయణపేట, మార్చి 21 : తెలంగాణ, ఏపీ, కర్ణాటక రాష్ట్రాల్లో పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని రాయిచూర్ ఎస్పీ నిఖిల్ అన్నారు. గురువారం రాయిచూర్‌లోని శక్తినగర్‌లో ఇంటర్ స్టేట్ బోర్డర్ కోఆర్డినేషన్, నేర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఎన్నికలు, నేరాలకు సంబంధించిన సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోవాలన్నారు. గతంలో ఎన్నికలకు సంబంధించి సరిహద్దు గ్రామాల్లో జరిగిన పాత నేరాలు, గొడవలు, సమస్యలు, నమోదైన కేసులు, రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తులు, చెక్‌పోస్టుల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అక్రమ రవాణా, తదితర అంశాలపై చర్చించారు. సమావేశంలో నారాయణపేట డీఎస్పీ లింగయ్య, కృష్ణ ఎస్సై నవీద్, గద్వాల, మంత్రాలయం, కర్ణాటక పోలీసులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- ఎంవీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి

పాలమూరు, మార్చి 21 : జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కళాశాలలో గురువారం ప్రపంచ అటవీ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల నుంచి క్రిష్టియన్‌పల్లిలోని శ్రీ రామకాలనీ వరకు 'పచ్చనిచెట్లు-ప్రగతికి మెట్లు' అనే నినాదంతో విద్యార్థుల ర్యాలీ తీశారు. అనంతరం ప్రిన్సిపాల్ పద్మావతి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ బాధ్యతగా పర్యావరణాన్ని పరిరక్షించేందుకు కృషి చేయాలని కోరారు. అదేవిధంగా ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. తెలంగాణ ఎన్నికల సంఘం సూచనల మేరకు ఓటర్లను చైతన్యం చేసేందుకు కళాశాలలో ఓటుహక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు రాఘవేంద్రరెడ్డి, స్వరూప, నిరంజన్‌రెడ్డి, నాగరాజు, బాలరాజు, వీణ, అధ్యాపకులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

హైదరాబాద్‌కు వెళ్తున్న పంచాయతీ కార్మికులు

ధన్వాడ, మార్చి 21 : గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ గురువారం ధన్వాడకు చెందిన జీపీ కార్మికులు చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాలరాం, పంచాయతీ కార్మికులు ఉన్నారు.

కారు ఢీ కొని వ్యక్తి మృతి

మూసాపేట(అడ్డాకుల), మార్చి 21 : మండల కేంద్రానికి చెందిన మందడి వెంకట్‌రెడ్డి (54) కారు ఢీ కొని మృతి చెందిన ఘటన గురువారం జరిగింది. అడ్డాకుల ఎస్సై శ్రీనివాసులు కథనం మేరకు వెంకట్‌రెడ్డి వ్యవసాయ పొలానికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తున్నాడు. పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న రోడ్డు మలుపు వద్ద ఆయన మోటర్ సైకిల్ రోడ్డు దాటుతుండగా కర్నూల్ వైపు నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. కారు వేగంగా ఉండడంతో అతను గాల్లోకి ఎగిరి మళ్లీ కారుపై పడ్డాడు. కారు 50 ఫీట్ల దూరం వరకు అతన్ని కారు భ్యానెట్‌పై ఉండగా వెళ్లారు. కారుపై నుంచి రోడ్డుపై పడడంతో తలకు బలమైన గాయమై తీవ్ర రక్త స్రావం జరిగింది. అతిన్ని దవాఖానకు తరలించేలోపే మృతి చెందినట్లు తెలిపారు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అంబులెన్స్‌లో ప్రసవం

- తల్లీబిడ్డ క్షేమం

గండీడ్, మార్చి 21 : మండలంలోని చిన్న వార్వల్‌కు చెందిన లక్ష్మికి గురువారం పురిటి నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు అంబులెన్స్‌కు సమాచారమిచ్చారు. దవాఖానకు తరలిస్తుండగా గాధిర్యాల్ గేట్ సమీపంలోకి రాగానే నొప్పు లు ఎక్కువవడంతో సిబ్బంది అంబులెన్స్‌లోనే కాన్పు చేశారు. ఆడ బిడ్డకు జన్మనిచ్చిన అనంతరం తల్లీబిడ్డలను గండీడ్ పీహెచ్‌సీకి తరలించారు. ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు సి బ్బంది తెలిపారు. ఈ సందర్భంగా 108 సి బ్బంది తాజుద్దీన్, పైలెట్ అక్బర్‌కు లక్ష్మి కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

ఇసుక డంపు పరిశీలన

మిడ్జిల్, మార్చి 21 : మండలంలోని అయ్యవారిపల్లిలో సీజ్ చేసిన ఇసుక డంపు నుంచి జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న ప్రభుత్వ దవాఖానకు ఇసుకను తరిలించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. కాగా కొన్ని రోజులుగా అనుమతుల పేరుతో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులతోపాటు మండల నాయకులు ఆందోళన చేపట్టి ఇసుక అనుమతులను రద్దు చేయాలని మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈమేరకు మైనింగ్ సర్వేయర్ సుజాత, ఆర్ఐ అంబిక ఇసుక రీచ్‌ను గురువారం పరిశీలించి రైతులతో మాట్లాడారు. ప్రభుత్వ దవాఖాన నిర్మాణానికి ఇసుక అనుమతులు న్యాయని, అక్రమంగా ఇసుకను తరిలిస్తే చర్యలు తీసుకుంటామని సూచించారు.

మద్యం పట్టివేత

మూసాపేట(అడ్డాకుల), మార్చి 21 : మండలంలోని కాటవరంలో కిరాణం దుకాణంలో మద్యం విక్రయిస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. ఆయన కథనం మేరకు గ్రామానికి చెందిన పాలెం కొల్లంపల్లి తన కిరాణం షాపు లో మద్యం విక్రయాలు చేస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి అతని దుకాణంలో మొత్తం 20 లీటర్ల వివిధ రకాల మద్యం సీసాలు లభించినట్లు తెలిపారు. పట్టుబడిన మద్యం సీజ్ చేసి అతడిపై కేసు న